




# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 25-07-2021 VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 270 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## మట్టిలో మాణిక్యం అనే మాట నిజం చేసిన మీరాబాయి

- ఆమె విజయంతో ఎందరికో స్ఫూర్తి
- ఈవెంట్ ప్రారంభంలోనే భారత్ కు పతకం అందించిడం సంతోషించదగ్గ విషయం.
- ఆమె సాధించిన విజయాన్ని చూసి దేశం పులకిస్తోంది.
- మీరాబాయి స్ఫూర్తిగా మిగిలిన ఈవెంట్స్ లో కూడా భారత్ మరిన్ని పతకాలు సాధించాలి
- రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



అమరావతి : టోక్యో ఒలింపిక్స్-2020 వెయిట్ లిఫ్టింగ్ లో రజత పతకం సాధించిన 'మీరాబాయి చాను'కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. 'క్రీడోత్సవాలు ప్రారంభ దశలోనే వెయిట్ లిఫ్టింగ్ లో భారత్ రజత పతకం సాధించడం సంతోషించదగ్గ విషయం. మహిళల విభాగంలో భారత్ పతకం సాధించి టోక్యో ఒలింపిక్స్ లో శుభారంభం చేసి భారత కీర్తిని ఇనుమడింపజేశారు. దేశ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మీరాబాయికి ఆంధ్రప్రదేశ్ తరపున, రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు తెలియజేస్తున్నాను. ఆమె విజయం ఎందరికో స్ఫూర్తి.. మరెందరికో ఆదర్శం' అని ఓ ప్రకటనలో ముఖ్యమంత్రి తెలిపారు.

రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు స్పందిస్తూ.. "మట్టిలో మాణిక్యం' అనే మాటను నిజం చేసి టోక్యో ఒలింపిక్స్ లో మీరాబాయి సాధించిన రజత పతకం అత్యున్నతమైంది. భారతదేశ ఘనతను ప్రపంచానికి ఆమె మరోసారి చాటిచెప్పింది. ఈవెంట్ ప్రారంభంలోనే భారత్ కు పతకం అందించిన మీరాబాయికి అభినందనలు తెలియజేస్తున్నాను. ఆమె సాధించిన విజయాన్ని చూసి దేశం పులకిస్తోంది. ఈ ఒలింపిక్స్ లో మిగిలిన ఈవెంట్స్ లో కూడా భారత్ మరిన్ని పతకాలు సాధించాలని.. దేశం జెండా రెపరెపలాడాలని కోరుకుంటున్నాను' అని మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు.

మణిపూర్ కు చెందిన 'మీరాబాయి చాను'.. 49 కేజీల విభాగంలో.. స్నాచ్ లో 87.. క్లీన్ అండ్ జర్క్ లో 115.. మొత్తంగా 202 కిలోలు ఎత్తి సగర్వంగా సిల్వర్ మెడల్ ను ముద్దాడింది. భారత ఈశాన్య రాష్ట్రంలోని మణిపూర్ రాజధాని ఇంఫాల్ ప్రాంతంలోని నాంగ్ పాక్ కాక్ చింగ్ లో సాధారణ కుటుంబంలో జన్మించింది మీరాబాయి. 12ఏళ్ల వయసులో వెయిట్ లిఫ్టింగ్ లో కుంజరాణి దేవిని చూసి స్ఫూర్తి పొందింది. వంట కోసం అడవికి వెళ్లి కట్టెలమోపును మోయడమే ఆమెకు తొలి శిక్షణగా మారింది.

అటుపై ఖరీదైన వెయిట్ లిఫ్టింగ్ లో రోజూ 60 కిలోమీటర్లు వెళ్లి శిక్షణ పొందేది. అక్కడ మొదలైన ఆమె పయనం.. నేడు టోక్యో ఒలింపిక్స్ లో రజత పతకం వరకూ కొనసాగింది. 2000 సిడ్నీ ఒలింపిక్స్ లో భారత్ తరపున వెయిట్ లిఫ్టింగ్ లో కాంస్యం సాధించిన తెలుగు తేజం కరణం మల్లీశ్వరి తర్వాత ఇన్నేళ్లకు వెయిట్ లిఫ్టింగ్ లో భారత్ కు మెడల్ రావడంతో దేశం ఆనందోత్సాహాల్లో మునిగిపోయిందని మంత్రి అన్నారు.

## రజతంతో మెరిసిన మీరాబాయి చాను

### భారత వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త చరిత్ర







టోక్యో: టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ శుభారంభం చేసింది. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం సాధించింది. వెయిట్ లిఫ్టింగ్‌లో మీరాబాయి చానుకు 49 కిలోల విభాగంలో రజత పతకం సాధించి చరిత్ర సృష్టించింది. స్నాచ్‌లో 87 కేజీలు ఎత్తిన మీరాబాయి, క్లీన్ అండ్ జెర్క్‌లో 115 కేజీలు వెయిట్ ఎత్తింది. మొత్తమ్మీద 202 కేజీలు ఎత్తిన మీరాబాయి.. స్వర్ణం కోసం జరిగిన మూడో అటెంప్ట్‌లో మాత్రం విఫలమైంది. క్లీన్ అండ్ జెర్క్‌లో 117 కేజీలు ఎత్తే క్రమంలో తడబడింది. దాంతో రజతంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.210 కేజీలు ఎత్తి చైనా లిఫ్టర్ జిజోయ్ పసిడిని దక్కించుకున్నారు. భారత్ తరపున పతకం సాధించిన రెండో వెయిట్ లిఫ్టర్‌గా మీరాబాయి ఘనత సాధించారు. సిడ్నీ ఒలింపిక్స్‌లో కరణం మల్లీశ్వరి కాంస్య పతకం సాధించగా, ఆ తర్వాత ఒలింపిక్స్‌లో పతకం గెలిచిన తరువాయి 2లో..

## మీరాబాయి చానుకు సీఎం జగన్ అభినందనలు



అమరావతి: టోక్యో ఒలింపిక్స్‌లో భారత్ బోణీ కొట్టిన విషయం తెలిసిందే. భారత స్టార్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను శనివారం వీరోచిత ప్రదర్శనతో రజత పతకాన్ని తరువాయి 2లో..

## ఇండోనేషియాకు కోవిడ్‌పై పోరాటంలో భారత్ భారీ సాయం



విశాఖపట్నం: కోవిడ్‌పై పోరాటం చేయడానికి ఇండోనేషియాకు భారత్ భారీ సాయం అందించింది. ఈ నేపథ్యంలో ఇండోనేషియా రాజధాని జకార్తాకు భారత నౌక ఐఎన్ఎస్ ఐరావత్ చేరుకుంది. ఆ నౌకలో100 మెట్రిక్ టన్నుల లిక్విడ్ ఆక్సిజన్ సామర్థ్యంతో 5 క్రయోజనిక్ ట్యాంకర్లు,300 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను పంపింది. భారత్, ఇండొనేషియా దేశాల మధ్య సాంస్కృతిక, వ్యాపార ద్వైపాక్షిక సంబంధాలు కలిగి వున్నాయి.

## కార్పొరేటర్లకు స్థాయి సంఘ ఎన్నికలపై అవగాహన



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు ఈ నెల 27వ తేదీన జరగనున్న స్థాయి సంఘ సభ్యుల ఎన్నికకు జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డా. జి. సృజన, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కలసి కార్పొరేటర్లకు సమావేశ మందిరంలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈల సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ పద్దతిలో జరగాల్సిన ఎన్నికలు కావున అందరూ నిబద్దతతోటి తరువాయి 2లో..

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు



కర్నూలు పశ్చిమగోదావరి : ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలు కారణంగా శ్రీశైలం జలాశయానికి భారీగా వరద పోటెత్తుతోంది. ఇన్ ఫ్లో3,70,817 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో 25,427 క్యూసెక్కులకు చేరింది. ప్రస్తుత నీటి మట్టం 855.60 అడుగులు, పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.807 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 93.5810 టీఎంసీలుగా ఉంది.

నాగార్జున సాగర్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. 24,082 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి చేరుతుంది. 4,840 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలుతున్నారు. ప్రాజెక్ట్ గరిష్ట సామర్థ్యం 590 అడుగులు కాగా, 536 అడుగుల మేర నీరు చేరింది. పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం గోదావరి ఉధృతి మరింత పెరిగింది. కాఫర్ డ్యామ్ వద్ద 33 తరువాయి 2లో..

## 'రెడీ అనడమే తప్పు.. ఏవీ టీడీపీ రాజీనామాలు?'

### వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి: 'రాజీనామాలకు మేము రెడీ రెడీ అనడమే తప్పు.. టీడీపీ రాజీనామా చేసేది లేదని' వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, చంద్రబాబు తన ఎంపీలతో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. "గతంలో ప్రత్యేక హోదా కోసం మా ఎంపీలు రాజీనామాలు చేశారు. టీడీపీ హయాంలో 100 మందికి పైగా సలహాదారులు ఉన్నారు. కన్సల్టెన్సీ పేరుతో మారో 200 మందిని నియమించారు. అధికారాన్ని దుర్వినియోగం చేసింది చంద్రబాబు" అంటూ సజ్జల దుయ్య బట్టారు. పరకాల, కుటుంబరావు రాజకీయాలు తప్ప వేరే ఏమి మాట్లాడలేదని ఆయన గుర్తు చేశారు.

"మేము ముందు నుండి రాజకీయంగా ఉన్నాం. నేను పార్టీ ప్రధాన కార్యదర్శి గా ఉన్నా. అమరావతిలో ఎలాంటి భూ కుంభకోణం జరిగిందో ప్రజలకి తెలుసు. అమరావతి అంటేనే పెద్ద రియల్ ఎస్టేట్ కుంభకోణం. సాంకేతిక అంశాల వల్ల కోర్టు రిజెక్టు చేసి ఉండొచ్చు. అమరావతిలో ఇంకా చాలా అవకతవకలు ఉన్నాయి. ఏదొక కేసులో నిజాలు బయటకి



వస్తాయి. పేరు ఇన్‌సైడ్ ట్రేడింగ్ కాకపోవచ్చు. తప్పు చేసిన వాళ్ళు తప్పించుకోలేరు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం మా ఎంపీలు పార్లమెంట్‌లో పోరాటం చేస్తున్నారు. రాష్ట్రం కోరుతున్న డిమాండ్ విషయంలో కేంద్రం సానుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నామని" సజ్జల అన్నారు.

రఘురామకృష్ణం రాజు కేసులో సీఐడీ ప్రస్తావించిన విషయం నిజం అని ప్రజలకి తెలుసునని, స్క్రీన్‌పై రఘురామ ఉంటే, ఆఫ్ స్క్రీన్ పై చంద్రబాబు, లోకేష్ ఉన్నారని ఆయన మండిపడ్డారు. కులాలు, మతాల మధ్య గొడవలు పెట్టడానికి కుట్ర చేశారని, ఆర్థిక లావాదేవీలు జరిగినట్టు తరువాయి 2లో..




# సచివాలయాలను సందర్శించిన జివిఎంసి కమిషనర్

*- జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన*




విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ డా. జి.సృజన శనివారం భీమిలి లోని 1089006, 007, 009, 010 సచివాలయాలను సందర్శించి కార్యదర్శుల బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. సచివాలయాలలో ప్రభుత్వ సేవలు వివరాల పట్టిక, సూచిక బోర్డులను, అత్యవసర సేవల ఫోన్ నెంబర్ల వివరాలను, కోవిడ్ నియంత్రణ నియమావళి పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు, సేవలు పౌరులకు అందాలనే ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, దానిని నిర్వీర్యం చేయరాదని, కార్యదర్శులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. సచివాలయ కార్యదర్శులు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం స్థానికంగా నివాసం ఉండాలని తెలియజేశారు. వార్డ్ మ్యాపింగ్ లో ప్రతి ఇల్లు ట్యాగింగు చెయ్యాలని, కార్యదర్శులు సెలవు పెట్టదలచినచో, ఏమైనా మీటింగులకు వెళ్ళవలసి వచ్చినప్పుడు జోనల్ కమిషనర్ కు తెలియపరచాలని, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండాలని, కార్యదర్శులు విధులపై బయటకు వెళ్ళినప్పుడు మూమెంట్ రిజిస్టర్లో పనియొక్క పూర్తి వివరాలు నమోదు చేయాలని, ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను సకాలంలో నమోదు చేసి పై అధికారులకు పరిష్కారం కొరకు పంపాలని, నిర్ణీతకాలంలో ఆర్జీలను పరిష్కరించని యెడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్షేమ పథకాల కొరకు వచ్చిన అర్హులైన లబ్ధిదారులు నిరాశతో వెనక్కి వెళ్ళకూడదని కమిషనర్ సూచించారు.




## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని రాజ్యసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కి వినతి



గాజువాక : ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మాజీ మినిస్టర్ రాజ్యసభ సభ్యులు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆనంద్ శర్మ ని కలిసి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపాలని గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలిసి శనివారం వినతి పత్రం ఇచ్చారు. స్టీల్ ప్లాంట్ కోసం అప్పటిలో చేసిన ప్రాణ త్యాగాలు, నిర్వాసితులు, ప్రైవేటీకరణ అయితే ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వేల కుటుంబాలు బాగా నష్టపోతారని వివరించారు. అలాగే వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అయితే రిజర్వేషన్లు కి అవకాశం ఉండదని,ఎట్టి పరిస్థితిలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని, మద్దతు ఇవాలని కోరారు. ఒక్క వైజాగ్ స్టీల్ ప్లాంట్ అనే కాదు ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటీకరణ అయితే ఇంకా రిజర్వేషన్ ఏమీ ఉండవని వివరించారు. అలాగే ఢిల్లీలో జంతర్మంతర్ దగ్గర ఆగస్టు 2,3 తేదీల్లో జరిగే మహా ధర్నా లో పాల్గొవాలని ఆనంద్ శర్మ ని దేవన్ రెడ్డి తో పాటు స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు కోరారు. కలిసిన వారిలో గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి గారు, 69వ వార్డ్ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బోగాది సన్నీ, స్టీల్ ప్లాంట్ ట్రేడ్ యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ , సిహెచ్.నరసింగ రావు, డి.ఆదినారాయణ, వరసాల శ్రీనివాస్, అంబేడ్కర్, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో 'మిత్ర డిజైన్స్'

- హాజరైన ఫిల్మ్ మేకర్ సత్యానంద్



విశాఖపట్నం: మిత్రా డిజైన్స్ ఒక బ్రాండ్ గా ఫేమస్ గా వినియోగదారుల మన్ననలు పొందే స్థాయికి ఎదగాలని ఫిల్మ్ మేకర్ మాస్టర్ సత్యానంద్ యాజమాన్యాన్ని కోరారు.. విశాఖపట్నం ఎంవీపీ డబుల్ రోడ్డు లో శనివారం ఉదయం మిత్రా డిజైన్స్ షాప్ ని మాస్టర్ సత్యానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మిత్ర డిజైన్స్ వినియోగదారులకు తృప్తి పరిచే విధంగా డిజైనింగ్ దుస్తులు ఉన్నాయన్నారు. అయితే వినియోగదారులకు శ్రమ లేకుండా డెలివరీ అనుకున్న సమయానికి యాజమాన్యం ఇచ్చేందుకు కృషి చేయాలన్నారు భవిష్యత్తులో మరిన్ని బ్రాంచీలు ఏర్పాటు చేయాలని అభిలాషించారు. షాపు యజమానురాలు మాట్లాడుతూ అతి తక్కువ రేట్లకే తన షాపులో వెడ్డింగ్ కలెక్షన్స్ చేయనున్నామన్నారు వివిధ రాష్ట్రాలకు చెందిన దుస్తులు డ్రెస్ మెటీరియల్ తమవద్ద లభిస్తాయన్నారు.

# ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం : ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించబడుతుందని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ సోమవారం ఉదయం 11. 00గంటల నుండి మధ్యాహ్నం 01.00 వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంతో పాటు అన్ని జోనల్ కార్యాలయాలలోను నిర్వహిస్తామని తెలిపారు. కోవిడ్ -19 వైరస్ ప్రభావం వలన గత కొంతకాలంగా స్పందన కార్యక్రమం వాయిదా వేశామని, కరోనా వైరస్ తగ్గుముఖం పడుతున్న సందర్భంగా స్పందన కార్యక్రమం తిరిగి నిర్వహిస్తున్నామని, కనుక ప్రజలు కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ స్పందన కార్యక్రమంనకు వారి ఫిర్యాదులు, అర్జీలను దాఖలు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు దారులు వారి వారి జోన్ పరిధిలో ఉన్న జోనల్ కార్యాలయంలోనే వారి ఫిర్యాదులను దాఖలు చేయవచ్చునని ప్రధాన కార్యాలయం వరకు రావలసిన అవసరంలేదని కమిషనర్ తెలియజేశారు.

## యువత తప్పనిసరిగా రక్తదానం చేయాలి




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా బిశ్వభూషణ్ హరిచందన్ రెండు సంవత్సరాలు పూర్తి చేసిన శుభ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ జిల్లా చైర్మన్ డాక్టర్ వై.శివ నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షుడైన గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ సలహాల మేరకు తరచుగా రక్తదానశిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరోనా విపత్కర సమయంలో రక్తానికి తీవ్రమైన కొరత ఏర్పడిందన్నారు. దాతలు రక్తదానానికి ముందుకు వచ్చి రోగులకు ప్రాణదానం చేయాలన్నారు. రక్తదాతలకు ఉచితంగా కోవిడ్ వాక్సినేషన్ చేస్తున్నట్లు తెలిపారు.రౌండ్ టేబుల్ 213 విశాఖపట్నం వారి సహకారంతో అచ్యుతాపురానికి చెందిన చిన్నపిల్లల ఆశ్రమం ఇచ్చా కు సీలింగ్ ఫ్యాన్లు,నిత్యావసరాలు, పోషకాహారాన్ని అందచేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇచ్చా ప్రతినిధులు మధు,ప్రదీప్ లకు రౌండ్ టేబుల్ 213 ప్రతినిధి రవి సింఘాల్,డాక్టర్ శివ నాగేంద్ర రెడ్డి లు నిత్యావసరాలు,సీలింగ్ ఫ్యాన్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు రావు,శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



*గురుపౌర్ణమి సందర్భంగా అక్కయ్యపాలెం పాలబూత్ జంక్షన్ లో గల శ్రీ షిర్డీసాయి ఆలయం లో గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరగోపాల్ శర్మ నేతృత్వంలో బాబా వారికి విస్తృతంగా పాలాభిషేకం, పంచామృతాభిషేఖం భక్తులతో చేయించేరు, శ్రీ బాబా వారికి 11కేజీ ల అన్నం తో అన్నాభిషేకం నిర్వహించారు, సాయంత్రం బాబా వారికి పల్లకి ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కరోనా మహమ్మారి తొలగి విశాఖ ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో వర్ధిల్లాలి అని సాయి ధన్వంతరి హామం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి దేవస్థానం అధ్యక్షులు పి.ఎల్.ఎస్.ఎన్. ప్రసాద్,సెక్రెటరీ కొణతాల రేవతి రావు తదితరులు పాల్గొన్నారు.*

మొదటి పేజీ తరువాయి

### మీరాబాయి చానుకు సీఎం జగన్ అభినందనలు

సాధించింది. 49 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంతో రజత పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా మీరాబాయి చరిత్ర సృష్టించింది. కాగా భారత్కు పథకం సాధించిన మీరాబాయికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు ట్విటర్ స్పందించారు. 'అద్భుతమైన ప్రదర్శన. టోక్యో 2020 ఒలింపిక్స్లో భారతదేశం పథకం సాధించడం చాలా ఆనందంగా ఉంది. 49 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో రజత పతకం సాధించినందుకు మీరాబాయి చానుకి హృదయపూర్వక అభినందనలు' అని ట్వీట్ చేశారు. కాగా కరణం మల్లీశ్వరి తర్వాత ఒలింపిక్స్ వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో పథకాన్ని గెలుచుకున్న రెండో భారతీయ మహిళగా మీరాబాయి చరిత్ర సృష్టించింది. ఒలింపిక్స్ 49 కేజీల విభాగంలో మొత్తం మీద 202 కేజీలు ఎత్తిన మీరాబాయి.. స్వర్ణం కోసం జరిగిన మూడో అటెంప్ట్లో మాత్రం విఫలమైంది. క్లీన్ అండ్ జెర్క్లో 117 కేజీలు ఎత్తే క్రమంలో తడబడింది. అయితేనేం రజతం ద్వారా భారత్ పతకాల బోణీని తెరిచిన తొలి వ్యక్తిగా నిలిచింది.

### 'రెడీ అనడమే తప్పు.. ఏవీ టీడీపీ రాజీనామాలు?'

కూడా ఆధారాలు ఉన్నాయన్నారు. న్యాయమూర్తులపై కూడా కామెంట్లు చేశారని తెలుస్తోందని, కోర్టులు సుమోటోగా తీసుకుని విచారించాలని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

## రజతంతో మెరిసిన మీరాబాయి చాను

భారత వెయిట్ లిఫ్టర్గా మీరాబాయి నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "ఒలింపిక్స్లో పతకం గెలవడం ద్వారా నా కల నెరవేరింది.. ఈ పతకాన్ని దేశానికి అంకితం చేస్తున్నాను" అని భావోద్వేగానికి గురయ్యారు.

### కార్పొరేటర్లకు స్థాయి సంఘ ఎన్నికలపై అవగాహణ

ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పవర్ పాయింట్ ప్రేజంటేషన్ ద్వారా ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలి, ఏ విధంగా ఓటు వేయాలి, ఏ సందర్భంలో ఓటు తిరస్కరించబడుతుంది, అందుకు పాటించవలసిన తగు జాగ్రత్తలు తెలియజేస్తూ, సభ్యులకు సూచనలు ఇచ్చారు. తదుపరి కార్పోరేటర్లకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఎ.వి.రమణి, కార్యదర్శి లావణ్య, సలహాదారుడు జివివిఎస్. మూర్తి, అన్ని వార్డుల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

#### శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు

మీటర్లకు వరదనీరు చేరింది. తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరిలో నీటిమట్టం భారీగా పెరిగింది. 4 లక్షల 62 వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి విడుదల చేశారు.

# సింహాద్రి నాధుని కి తుది విడత చందన సమర్పణ

***- కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భారీగా దర్శించుకున్న భక్తులు***

***- ఆలయంలో ఘనంగా ఢిల్లీ విజయ ఉత్సవం***



సింహాచలం: సింహగిరి పై కొలువై ఉన్న శ్రీ సింహాద్రి నాధునికి తుది విడత చందన సమర్పణ వైధి కులు శాస్త్రోక్తంగా నిర్వహించారు ముందుగా స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు అనంతరం ముందుగా సిద్దం చేసిన సుగంధ ద్రవ్య మిలిత మూడు మణుగుల చందనం ను స్వామికి పూసారు అనంతరం ఆషాఢ పౌర్ణమి పురష్కరించుకుని గిరి పౌర్ణిమ పర్వదినాన కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భారీగా సింహాద్రి నాధుణ్ని దర్శిచుకున్న భక్తులు నరసింహనామ స్మరణతో మార్మోగిన సింహగిరి ప్రాంతాలు సురేంద్రస్వామి ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాలకు చెందిన భక్తులు హరి. నామాన్ని స్మరిస్తూ భజనలు చేశారు. వారికి ట్రస్టు బోర్డు సభ్యులు సూరిశెట్టి సూరిబాబు, ఆశా కుమారి, ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు స్వాగతం పలికారు. గిరి పౌర్ణమినాడు కోవిడ్ వల్ల గిరి ప్రదక్షిణకు అవకాశం లేకుండా పోయిందనికానీ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని భక్తులందరూ దర్శించుకోవాలని కోరారు గంట్ల శ్రీనుబాబు. దేవస్థానం ఈఓ సూర్యకళ గారి ఆధ్వర్యంలో చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయంగా ఉన్నాయన్నారు. భక్తులకు ప్రశాంతంగా దర్శనం లభిస్తోందని వచ్చే ఏడాది అయిన ప్రదక్షిణ భాగ్యం దొరికేలా స్వామి దీవించాలని వేడుకున్నారు. గత ఏడాది గిరి ప్రదిక్షణ రోజున దర్శన భాగ్యంకూడా లేదని ఈ ఏడాది భక్తులకు ఆ భాగ్యం లభించడం సంతోషకరమన్నారు గంట్ల శ్రీనుబాబు. శ్రీ వరహాలక్ష్మి నృసింహస్వామి ఆలయంలో ఢిల్లీ విజయం ఉత్సవం ఘనంగా నిర్వహించారు రామానుజాచార్యుల విగ్రహం వద్ద వైభవంగా ఆషాడ పౌర్ణమి నాడు ఏటా ఢిల్లీ విజయం పేరుతో ఉత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది.

## జిల్లా యాదవ సంఘం అధ్యక్ష కార్యదర్శుల కు ఘన సత్కారం



ములగాడ : జిల్లా యాదవ సంఘం అధ్యక్ష, కార్యదర్శులను 59వ వార్డు ప్రాంత యాదవ సంఘ సభ్యులు, యూత్ ప్రతినిధులు శనివారం ఘనంగా సత్కరించారు. వార్డు పరిధి నక్కవానిపాలెం, సీతారామాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ యువజన సేవా సంఘం అధ్యక్షుడు కొల్లి అప్పారావు, ప్రధాన కార్యదర్శి నక్క లక్ష్మణరావులు పాల్గొని ఒమ్మి సన్యాసిరావుకు, మొల్లి అప్పారావులకు ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి, పూలమాలలు వేసి, శ్రీకృష్ణుని ప్రతిమను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు స్థానికులు పాల్గొన్నారు.

## సీఐ, ఎస్ఐ లను మర్యాదపూర్వకంగా కలిసిన దివ్యాంగుల అసోసియేషన్



అచ్యుతాపురం : యలమంచిలి సీఐ వెంకట రమణ, అచ్యుతాపురం ఎస్ఐ ఉపేంద్ర లను శనివారం పూడిమడక శ్రీ స్వామివివేకానంద దివ్యాంగుల అసోసియేషన్ అధ్యక్షులు మేరుగు నూకరాజు , సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసాంఘిక కార్య కలాపాలు జరగకుడా శాంతిభద్రతలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మేరుగు సన్యాసిరావు, యజ్జల రాజారావు, పుక్కళ్ల మంగరాజు, వాడమదులు తాతారావు, చోడిపల్లి గంటాలరావు, పొన్నమల్ల ప్రకాష్ తదితరులు ఉన్నారు.



రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ, వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రాజీవ్ తదితర పెద్దలను.. వన్టౌన్లో ఉన్న వివేకానంద సంస్థ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. వివేకానందుని చిత్రపటం, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.మరిన్ని ఉన్నత పదవులు అధిరోహిం చాలని.. ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివేకానంద సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను.. వారు అభినందించారు.

## లంకెలపాలెం టు సబ్బవరము రహదారిని పరిశీలించిన అధికారులు



పరవాడ : ట్రాఫిక్ అంతరాయాన్ని అరికట్టేం దుకు గానూ లంకెలపాలెం టు సబ్బవ రము రహదారీ విస్తరణచేయడానికి సర్వేయర్ అప్పారావు, ఎన్హెచ్ఎఇ ఇంజినేర్ శ్రీరామ్, అర్అండ్బి జెఇ బాలరాజు తథితర్లు శని వారము స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమాన్ని జోన్ 2ఎసిపి సి శరత్ రాజ్ కుమార్, ట్రాఫిక్ సిఐ పి.ఈశ్వరావు, పరవాడ సిఐ జి.ఉమా మహేశ్వరావు, పరవాడ ట్రాఫిక్ ఎస్ ఐ రామకృష్ణ తథితర్లు సందర్శించారు. అనంతరము పోలీసు అధికారులు మాట్లాడుతూ లంకెలపాలెం నుండి సబ్బవరము వరకు రహదారి విస్తారణకోసము ఈ స్థలపరిశీలన చేయడము జరిగింది అన్నారు. నిత్యం రహదారి గుండా పలువాహనాలు తిరుగుతూ ట్రాఫిక్ కి అంతరాయాన్ని కలిగిస్తున్నాయి అన్నారు.

ట్రాఫిక్ అంతరాయాన్ని నివారిం చేందుకు గానూ ఈ రహదారి విస్తరణా చేయ డానికి తొందరలోనే చర్యలు తీసుకుంటామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూఅదికార్లు మరియు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సింహాచలంలో బ్లడ్ డోనేషన్ క్యాంప్
### రక్త దాతలకు ఆహ్వానం

సింహాచలం : నేడు 8గంటల నుండి బ్లడ్ డోనేషన్ క్యాంప్ సింహాచలం శ్రీనివాస కల్యాణ మండపం జరుగునందున బ్లడ్ డోనేషన్ ఇవ్వ దలచిన వారు ఈ ఫోన్: 72072 23999. 988 5166758. 8885911229. నంబర్ లు కి ఫోన్ చేసి రిజిష్ట్ చేసుకోవాల్సింది గా శ్రీ కర్రి అప్పల స్వామి చరటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్రి స్వామి మరియు సామాజిక గ్రామీణ వైదులు సంఘం సెక్రటరీ లోగిశ గణేష్ గారు కోరారు.




## మారేడుపల్లి బస్సును కాకరపాడు నుండి నడపాలి
### చీడిపాలెం మాజీ సర్పంచ్ చంద్రకళ



కొయ్యూరు : నర్సీపట్నం నుండి మారేడుమిల్లు వెళ్లే ఆర్టీసీ బస్సును కాకరపాడు నుండి కొయ్యూరు, బండమవిల్లు, అడ్డతీగల నుండి మారేడుమిల్లి వెళ్లేందుకు ఈ ఆర్టీసీ బస్సును ఈ మార్గం నుండివెళితే చాలామంది ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుం దని యూ. చీడిపాలెం మాజీ సర్పంచ్ చంద్రకళ కోరారు. మైదాన ప్రాంతాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నా మని. ఆర్టీసీ అధికారులు దృష్టి సారించి ఈ మార్గంలో బస్ సర్వీస్ ప్రారంభించాలని ఆమె కోరారు.

## గురుపౌర్ణమి సందర్భంగా భక్తులందరికి భోజన ప్రసాదం అందేలా చూడండి
### 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : గురుపౌర్ణమి సందర్భంగా కళ్లపాకలు దుర్గా నగర్ లో సాయిబాబా కి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త జి.చిన్న ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ భగవంతుడు ఆశీర్వచనం భక్తులకు అందరికి ఉండేలా పూజలు నిర్వహించారు.

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తుల అందరికి భోజన ప్రసాదం అందేలా చూడాలని ఆయన సూచించారు.

## గురుపౌర్ణమి పురస్కరించుకుని షిరిడీనాథునికి పంచామృతాభిషేకములు



విశాఖపట్నం : గురు పౌర్ణమి బురుజుపేట సాయిబాబా మందిరం బాబా టెంపుల్ తెల్లవారుజాము నుండే పంచామృత అభిషేకములు, విభూది అభిషేకము, పాలాభిషేకం అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. భక్తులు శానిటైజర్, మాస్కులు కలిగిన వారికి మాత్రమే సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ, కోవిడ్ నిబంధనలను అనుసరించి క్యూ పద్ధతిలో షిరిడి సాయినాథుని అలంకరణ, ఆ దివ్యమంగళ సాయినాథుని చూసి భక్తులు తరించారని ఆలయ ప్రెసిడెంట్ కందర్ప నాగేశ్వరరావు తెలియజేశారు.

## దాతల సహకారంతోనే ఆలయాల అభివృద్ధి



అచ్యుతాపురం : దాతల సహకరంతోనే ఆలయాలు, అమ్మవారుల గుడిలు అభివృద్ధి చెందుతాయని ఎర్రవరం శ్రీ సీతారాముల ఆలయ కమిటి సభ్యులు అన్నారు. శనివారం మండలంలో ఎర్రవరం - 7 గ్రామ పంచాయితీ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారాముల ఆలయ నిర్మాణానికి పెన్మత్స సీతారామచంద్ర రాజు, కమలాదేవి దంపతులు రూ. 2 లక్షల 20 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి రాము, కనకారావు ,కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కి విశేష పూజలు



భీమునిపట్నం : స్థానిక కృష్ణా కాలనీ లో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో గురు పౌర్ణమి సందర్భంగా ప్రధాన పూజారి జీ. అప్పలఆచారి ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు పంచామృతాలు తో అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామి వారి ఆలయం చుట్టూ 7 సార్లు గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యాక్రమం లో గాడు అప్పల నాయుడు, రేలంగి. వెంకట అప్పల నరసయ్య, జీ.సన్యాసిరావు, కంటుభుక్త. ముత్యాలరావు, కనకల. సన్నిబాబు, బొండా. బాలాజీ, కె.అప్పల నాయుడు,గాడు ఆనంద్, కొక్కిరి. అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్నపాలెం ఆలయంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



పూజలందుకుంటున్న వెంకన్నపాలెం షిరిడి సాయిబాబా

చోడవరం : మండలంలోని వెంకన్నపాలెం కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం షిరిడి సాయి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.

గురుపౌర్ణమి సందర్భంగా శిరిడి సాయి బాబా వారికి ఆలయ అర్చకులు వై.వి.రమణ, ప్రత్యేక పూజలు, కాగడ హారతి నిర్వహించారు. వారిని దర్శించుకునేందుకు స్థానికులతో పాటు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి బారులు తీరడంతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. భక్తులందరికీ దర్శనములు కల్పించి ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు

ఫ్యాక్టరీ ఎండి సన్యాసిరావు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్(గుర్తింపు) యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, పిఎస్ నాయుడు, ముచ్చు పల్లి వెంకటరమణ, చల్లపల్లి బాబ్జి, ఇతర ఫ్యాక్టరీ అధికారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవిపురం లో భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి ప్రజలు





సబ్బవరం : సబ్బవరం మండలంలోని దేవిపురం లో శ్రీ ప్లవ నామ సంవత్సరంలో ఆషాఢ పౌర్ణమినిలి పురస్కరించుకొని శనివారం ఉదయాన్నించి గురు పౌర్ణమి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కరోనా కారణంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వివిధ ప్రదేశాల్లో తగు శ్రద్ధ వహిస్తూ అభిషేకాలు, పూజలు, దక్షవాటి లోని విశాల ప్రాంగణంలో సామూహిక చండీ హెూమం జరిగాయి. అనంతరం ఉచిత అన్న దాన కార్యక్రమ అనంతరం సాయంత్రం గురూజీ పాదుకలు పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి కమాఖ్యా గురుపీఠం లో పూజారులు గావించిన పిదప పీఠాధిపతి శ్రీమతి అన్నపూర్ణమ్మ గారి జరిగింది. కరోనా మహమ్మరి భూగోళం నించి సత్వరం నిర్వీర్యం కావాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తమ అమృత భాష్యం లో ఆశీర్వదించారు. పెందుర్తి సప్తస్వరాలు సంగీత నిలయం నుండి కొత్తపల్లి భానుమతి గారి శిష్య బృందం 15 మంది బాల, కుమారి వయస్కుల సంగీత గానామృతం భక్తులను అలరింప చేసింది.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా ట్రస్ట్ నిర్వాహకులు కందర్ప ప్రభాకర్, కందర్ప రామ, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే సీఎం లక్ష్యం : బూడి ముత్యాలనాయుడు

దేవరాపల్లి : ప్రజా ఆరోగ్యమే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ప్రభుత్వవిప్ మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు అన్నారు. శనివారం స్థానిక పీహెచ్సీలో 108 వాహనాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ, ప్రపంచ చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని ప్రజా ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశగా గ్రామగ్రామాన ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తూ, 108 వాహనాల ద్వారా రోగులకు వైద్య సేవలు సకాలంలో అందించడానికి ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్ సీపీ నాయకులు, పీహెచ్ వైద్య సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### గ్రామ దేవతలకు నివేదనలే బోనాలు

గ్రామదేవతల పూజలకు ఉద్దేశించినది, తెలంగాణ జానపదుల సాంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండుగ. ఆషాఢం వచ్చిందంటే, తెలంగాణలోని అన్ని ప్రాంతాల్లో జాతరల సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శనమిస్తాయి.

ఋతువులు మారి, ఆషాఢంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా, ప్లేగు లాంటి మహమ్మారులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం ప్రాచీన కాలంలో జరిగేది. 1813లో భాగ్యనగరంలో వేలాది మంది ప్లేగు వ్యాధికి గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధానిలోనూ బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోట జగదాంబిక ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో అధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలున్నాయి. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ మంత్రి కిషన్‌ప్రసాద్‌ను ఏమి చేయాలని సలహా కోరగా అమ్మవారికి పూజలు చేయాలని ప్రభువుకు వివరించారు. దీంతో లాల్ దర్వాజ మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువు చేత విగ్రహ ప్రతిష్ఠ చేశారు. 7వ నిజాం కాలం నుండి సికింద్రాబాద్ అమ్మవారి ఆలయంలో బోనాలు జరుగుతున్నాయి.

రాష్ట్ర ఆవిర్భావ అనంతరం బోనాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే నివేదనలే బోనాలు. పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, ఆంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను దేదీప్య మానంగా అలంకరిస్తారు. పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని మట్టి లేక రాగి కుండలో తీసుకొస్తారు. ఆషాఢమాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. పండుగ సందర్భంగా కొందరికి పూనకం (అమ్మవారు ఆవహిస్తారు) రాగా, వారిని శాంతింప చేసేందుకు ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు.

అమ్మవారి సోదరుడైన పోతరాజును ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు కాళ్లకు గజ్జెలు కలిగి వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. మేకపోతును అందించగా పోతరాజు మేక తల మొండెం వేరు చేసి పైకి ఎగరవేస్తాడు. గత ఏడాది కరోనా వల్ల ఆలయాల్లో పూజారులు మాత్రమే బోనాలు నిర్వహించారు.

ఈసారి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు గోల్కొండ జగదాంబిక ఆలయంలో ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రతి గురు, ఆదివారం పూజలు జరుగుతాయి. 11న గోల్కొండలో మొదటి పూజ పూర్తవగా.. 15న రెండో పూజ, 18న మూడో పూజ, 22న నాలుగో పూజ, 25న 5వ పూజ, 29న 6వ పూజ, ఆగస్టు 1న 7వ పూజ, 5న 8వ పూజ, 8న 9వ పూజతో గోల్కొండ బోనాలు ముగుస్తాయి.

# శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన వికెపిసిపిఐఆర్ చైర్మపర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట రావు**





విశాఖపట్నం : గ్రేటర్ విశాఖ 47 వ వార్డు కైలాసపురం మధుసూదన నగర్ లో వేంచేసి యున్న శ్రీ కనక దుర్గమ్మవారు ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. దాతలు అచ్చిమ నాయుడు, సత్యవతి దంపతులు బహుకరించిన అమ్మవారి వెండి మకరతోరణం, మురార్జీ సత్యవతి లు త్రిశూలం ను ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకొచ్చారు. మరికొందరు దాతలు సమకూర్చిన వెండి ఆభరణాలను వీటితో తీసుకొచ్చారు. ఈ వేడుకలకు విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్టిమెంట్ రీజియన్ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మివెంకటరావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాధుని విగ్రహానికి పంచామృత అభిషేకం చేశారు. శ్రీచక్రా వాచకం సామూహిక కుంకుమార్చన అమ్మవారికి హారతి మరియు పవళింపుసేవ నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదవితరణ జరిగింది .ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం అంతకాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద జ్యోతి దంపతులు, కార్పొరేటర్ కామేశ్వరి, మధుసూదన నగర గ్రామా కమిటీ అధ్యక్షుడు కలిమిరెడ్డి అప్పారావు, కార్యదర్శి తెడ్లపు అప్పారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు శిరం శెట్టి శంకర్, కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు, కమిటీ సభ్యులు గురి ఈశ్వరరావు , వానపల్లి వెంకటరావు, గొందెశి కనకరెడ్డి, తుంపాల రమణ , రవికుమార్, కోరలయ్య , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




వీ.ఎమ్.ఆర్.డి.ఏ చైర్‌పర్సన్‌గా నియమితులైన అక్కరమాని విజయనిర్మల ను విశాఖ తూర్పు నియోజకవర్గము కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు, అంతకాపల్లి మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద, జ్యోతి దంపతులు శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు.



విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ ను వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు .

## గురుపౌర్ణమి ఎంతో శ్రేష్ఠమైన పర్వదినం

**- బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్**



మద్దిలపాలెం : గురుపౌర్ణమి సందర్భంగా ఈస్ట్ పాయింట్ కాలనీ లో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ సాయిబాబా దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాధములు అందజేశారు. వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువులను పూజించే గొప్ప పండుగ అని, అత్యాత్మిక చింతన అలవర్చుకోవడం వలన ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ,సమాజ శాంతి వర్ధిల్లుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ సేవకులు అబ్బులు, వైసీపీ యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ ఎంవీపీ సీఐ పల్లా రమణయ్య, 21 వార్డ్ అధ్యక్షుడు రవికుమార్, వైసీపీ శ్రేణులు భక్తులు పాల్గొన్నారు.



విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చైర్మన్ జి . వెంకటేశ్వరరావు (జీవీ)ని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్నా విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు.

## నరక కూపాలు గా నగర రోడ్లు



పూర్ణా మార్కెట్ : విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం, గోకుల్ థియేటర్ వద్ద, ఏడు గుడుల జంక్షన్‌లి "రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా, నరక కుపాలు గా మారాయి రోడ్ల నిర్మాణం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి " డిమాండ్ల చేస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి నజీర్,భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, విశాఖపట్నం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి మూర్తి యాదవ్, కార్పొరేటర్ రాజ శేఖర్, లొడగల క్రిష్ణ, విల్లూరి చక్రవర్తి, గోడినరసింహాచారి. ఒలిశెట్టి తాతాజీ,గనగల్ల సత్య, వాంద్రసి అప్పల రాజు, యల్లపు శ్రీనివాసరావు, స్థానిక వార్డు అధ్యక్షులు దాసరి దుర్గా రెడ్డి, పాలమరశెట్టి సీతారాం, దాసాని సత్యనారాయణ, అబ్దుల్ చిన్న రెహమాన్, తోట రత్నం, సతివాడ శంకర్రావు, పంపాని రాజ్యలక్ష్మి ,సారిపల్లి మహేష్,బండపల్లి సూర్యనారాయణ, పొడుగు కుమార్, నమ్మి రవికుమార్,జఫ్ రూల్లా, జిల్లా పార్టీ నాయకులు, అధిక కార్యకర్తలు పాల్గొన్నారు,

# అప్పన్న ఆశీస్సులతో రాష్ట్రం మరింత అభివృద్ధి

**- దైవచింతనతో నే మానవుని మనుగడ - అప్పన్నను దర్శించుకున్న వీ.కె.పి.సి.పి.ఐ.ఆర్ చైర్ పర్సన్ లక్ష్మి వెంకట్రావు**





సింహాచలం: దేవదేవుడు శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి అప్పన్న స్వామి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ మరింత అభివృద్ధి జరగాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు పేర్కొన్నారు. శనివారం గురుపౌర్ణమి సందర్భంగా సింహాచల అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. దేవాలయ అధికారులు చైర్ పర్సన్ లక్ష్మీ వెంకట్రావును ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అనంతరం అప్పన్న స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి వేదపండితుల ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా వీకే పిసిపిఐఆర్ చైర్పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు మాట్లాడుతూ మానవ మనుగడకు దైవ చింతన తోడు అవ్వాలని తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించగలరు అని పేర్కొన్నారు. పార్టీకి విధేయులుగా ఉన్నా చొక్కాకుల కుటుంబం పట్ల ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తమ ఆశీస్సులు అందజేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ దైవ దర్శనం లో చొక్కాకుల లక్ష్మి వెంకట రావు తో పాటు సబ్బవరం మండలం అంతకా పల్లి గ్రామ మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద జ్యోతి దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు.

PLOTS FOR SALE
CONTACT FOR VUDA APPROVAL PLOTS
Visakhapatnam to 40km - with Gated - Community
U.V.RAMANA
9885788083

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్ క్రిష్ణమోహన్

ఆంధ్రా యూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న సెమిష్టర్ పరీక్షల కేంద్రాలను రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ శనివారం ఉదయం పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న విధానం గమనించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

అచ్యుతాపురం : అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకురాలు మోటూరు శ్రీవేణి అన్నారు . శనివారం ఆమె మాట్లాడుతూ మడుతూరు గ్రామంలో కొంత మంది స్థానికులు దేవుడు పేరు చెప్పి అక్రమంగా గ్రావెల్ తవ్వుతూ లే ఔట్లకు తరలిస్తున్నారని ఆరోపించారు. వెంటనే అక్రమంగా గ్రావెల్ తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

# 20వరోజు కొనసాగుతున్న నిరాహార దీక్షలు

### గిరిజన సంఘం - ఏపీ గిరిజన సమాఖ్య





హుకుంపేట : సూర్యామణికి మద్దతుగా ఏపీ గిరిజన సంఘం కరపత్రాల పంపిణీ చేశారు. ఇటీవల హుకుంపేట మండల కేంద్రంలో గిరిజన మహిళ సూర్యామని నిర్మించుకున్న షాపును కూల్చి వేయడాన్ని నిరసిస్తూ కరపత్రాల పంపిణీ చేయడం జరిగింది. గిరిజన మహిళ కొర్లాబు ,సూర్యమణి కూల్చివేసిన షాపుకి నష్టపరిహారం ఇవ్వాలని, గిరిజన మహిళను కులం పేరుతో దూషించి పోలీస్ స్టేషన్లో నిర్బంధించిన ఎంఆర్ఓ పై కేసు నమోదు చేయాలి. గిరిజనేతరుల అక్రమ నిర్మాణదారిలపై ఎల్టిఆర్ కేసులు నమోదు చేయాలని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందటానికి గాను షాపింగ్ కాంప్లెక్సు నిర్మించి ఇవ్వాలని.మండల కేంద్రంలో నివసిస్తున్న గిరిజనుల ఇండ్లకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని, రెండు లక్షలు లంచం ఇవ్వాలని లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారులను శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, హుకుంపేట వారపుసంతలో గిరిజనసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కర పత్రాలు పంపిణీ చేయడ మైంది. ఈ కార్యక్రమనికి గిరిజన సంఘం నాయకులు కె.రామారావు, సీపీఎం పార్టీ మండలకార్యదర్శి వి. లక్ష్మణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జరిగిన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ, గిరిజన సంఘం మండల కార్యదర్శి తాపుల కృష్ణారావు, సిపిఎం మండల కార్య దర్శి వి లక్ష్మణరావు, గిరిజన సంఘం మండల నాయకులు రాము, మహిళా సంఘం నేతలు కంబిడి లతా కుమారి, రూడీ రవణమ్మ, కొర్ర సరస్వతి, బాధితులు కొర్లబు సూర్యమణి గోపాల్ తదితరులు పాల్గొన్నా.రు.

## పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ విజయలక్ష్మీని

### మర్యాదపూర్వకంగా కలిసిన తమ్మిన రామలక్ష్మణరావు



భీమునిపట్నం: రాష్ట్రపద్మశాలి కార్పొరేషన్ డైరెక్టరు, తమ్మిన, రామ లక్ష్మణ రావు పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింక. విజయ లక్ష్మీ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పద్మశాలి కులస్తుల సమ స్యలు గూర్చి కార్పొ రేషన్ జాయింట్ డైరెక్టర్, చినబాబు కి వినతిపత్రం అందజేశారు.

వినతి పత్రం లో చేనేత పించనులు (50 సంవత్స రాలు వారికి), చేనేతలకు వృత్తి శిక్షణా కేంద్రం ఏర్పాటు, దర్జీ పనివారాలను చేనేతలు గా గుర్తించాలని వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమం లో తగరపు వలస పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు ఎం.గురునాథ్ రావు, సతీష్ ఆప్కో చైర్మన్, చల్లపల్లి మోహనరావు, ఎంఎల్సి, పోతుల సునీత తదితరులు పాల్గొన్నారు.



## శాకంబరి అవతారంలో రత్నగిరి దుర్గమ్మలు

అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ వన దుర్గమ్మ, శ్రీ కనకదుర్గమ్మ,శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవార్లను ఆలయ ఉప ముఖ్య అర్చకుడు కంచిభొట్ల. సాయిరాం ఆధ్వర్యంలో...అర్చకులు వెంపటి.గురు దత్తాత్రేయ శర్మ,యడవల్లి. వెంకటేశ్వర్లు తదితర సిబ్బంది అమ్మవార్లను వివిధ రకముల కాయగూరలు,ఆకుకూరలతో శాకంబరి అమ్మవార్లు గా సర్వాంగ సుందరంగా అలంకరించారు. గురుపౌర్ణమి సందర్భంగా రత్నగిరి దుర్గమ్మలను భక్తులు, గ్రామస్థులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ దర్శించుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటానికి మద్దతుగా సంఘీభావ సమావేశం



విశాఖపట్నం : ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన కులాల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం నేషనల్ బీసీ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీల న్యాయపరంగా రావాల్సిన రిజర్వేషన్ల కోసం చేస్తున్న పోరాటం కోసం సంఘం తరపున సంఘీభావం తెలుపుతూ సమావేశం నిర్వహించడం జరిగింది. అలాగే మా సంఘం తరపున కూడా ఢిల్లీ వెళ్లి ఆ మీటింగ్లో పాల్గొనాలని సంఘం తీర్మానం చేసింది ఈ యొక్క కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఆలేటి హేమలత పితాని ప్రసాద్ సంగం సభ్యులు కొయ్య రామకృష్ణ కోట రమేష్ వెంకటేశ్వర రావు సత్యనారాయణ ఆచారి బోధల రమేష్, పి.ప్రసాద్, ఈ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పనుల ప్రగతి పరిశీలన



ఏయూ : ఆంధ్రవిశ్వ విద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న నిర్మాణ పనుల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శనివారం పరిశీలిం చారు. ముందుగా ఇంక్యుబేషన్ సెంటర్ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు.

అనంతరం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ ప్రగతి, పురోగతిని ప్రత్యక్షంగా ప శీలించారు.

వీసీ వెంట హెచ్పిసిఎల్ విశాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజ్ ఉన్నారు. ఏయూలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతనంగా నిర్మిస్తున్న ల్యాబరేటరీ సముదాయం తదితర వివరాలను వీసీ వివరించారు.

# వైభవంగా గురుపౌర్ణమి మహోత్సవం



గాజువాక : ఆర్టీసీ డిపో పాత చిక్ పోస్టు వద్దగల శ్రీశ్రీశ్రీ షిరిడీ సాయి బాబా శ్రీశ్రీశ్రీ కాశీ విశాలాక్షి విశ్వేశ్వర ఆలయంలో గురుపావుర్ణమి పూజలు శనివారం వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునుంచే స్వామి వారికి పంచామృత అభిషేకములతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమంలో పరిసర ప్రాంత సాయి బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు కమిటి ఆధ్వ ర్యంలో అన్నదానం ఎర్పాటు చెయ్యసారు. ఈ కార్యక్ర మములో వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ సురేష్ ఆహ్వాన మేరకు గ్రేటర్ విశాఖ నగర మేయర్ గొల గాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొని బాబా వారికి ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విఎం ఆర్ డి ఎ చైర్మన్ అక్కరమాని విజయ నిర్మల కార్పొరేటర్ పుర్రె పూర్ణ శ్రీసురేష్, పి.వి.సురెష్, గుడివాడ అనూష ఆలయం కమిటీ చైర్మన్ ప్రియాంక రమణ, కనక రాజు సత్యనారాయణ, వెంకటరావు, కృష్ణ,మధు, నర్సింగ్, యోగి, వైయస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గన్నారు.

# వైఎస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లు ఏర్పాటు

### దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్



విశాఖపట్నం : కరోనా విపత్కర పరిస్థితుల్లో ఎంతోమంది ఆసు పత్రుల్లో వైద్య అందక, పడకలు దొరక్క ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో అందరికీ అందు బాటులో, వార్డు పరిధిలో వైద్య మందేలా వైస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ లను ఏర్పాటు చేస్తు న్నట్లు దక్షిణ శాసనసభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. శనివారం జీవీఎంసీ 27వార్డ్ పరిది దొండపర్తి లో 80లక్షల వ్యయం తో వైస్సార్ అర్బన్ హెల్త్ కేర్ సెంటర్ కు మేయర్ గోలగాని హరి వెంకటకుమారి తో కలిసి అయన శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు వరకు ప్రతీ నియోజకవర్గంలో కొన్నివందల కోట్లవ్యయంతో వైస్సార్ క్లినిక్ లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి కి కృత్ఞతలు తెలిపారు.27వార్డ్ కార్పోరేటర్ గోలగాని వీరారావు బుజ్జి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి,జీవీఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్,ఏఈ లు టీడీపీ వార్డు అధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణ రెడ్డి,రమణారావు,బాబీ,కనకారావు,శంకర్ రెడ్డి,వెంకన్న,నీలరాజు, టీ వీ.రెడ్డి,బాగేశ్వర్రావు రెడ్డి,సుగుణ,సత్యవతి,అచెయ్యమ్మ రాజు స్థానిక నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు

### యాగశాల పునర్నిర్మానానికి ముందుకు వచ్చిన వ్యాపారవేత్త శ్రీనివాస్



సింహాచలం : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలోని యాగశాలను సంప్రదాయబద్ధంగా, శాస్త్రం ప్రకారం పునర్నిర్మిస్తానని విశాఖకు చెందిన వ్యాపారవేత్త బి. శ్రీనివాస్ తెలిపారు. శాశ్వత షెడ్ ఏర్పాటుకయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని... ఈఓ సూర్యకళను కలిసి హామీ నిచ్చారు. త్వరలోనే శాశ్వత యాగశాలను అన్నిహంగులతో రూపొందిస్తానని శ్రీనివాస్ చెప్పారు.

## కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ కృషితో సమస్యలు పరిష్కారము




పరవాడ : జివిఎమ్‌సి 79వ వార్డు పరిధి లంకెలపాలెం జంక్షన్ ఏరియాలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పర్యవేక్షణలో జివిఎమ్‌సి హెల్త్ డిపార్ట్మెంట్ వారు పందులను పట్టుకొని సమస్యను పరిష్కరిం చారు. వార్డులో ఈ సమస్య ఎక్కువగా ఉండడం తో వార్డు ప్రజల అభ్యర్థన మరియు ప్రజాఆరోగ్య దృశ్య ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనువాస్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ప్రజలు ఐకమత్యంగా ఉండాలి : ఎస్ఐ ఉపేంద్ర



అచ్యుతాపురం : గ్రామాలలో ప్రజలు ఐకమత్యంగా ఉండాలని ఎస్ఐ ఉపేంద్ర అన్నారు. శనివారం ఆయన మండలంలో దొప్పెర్ల , రావిపాలెం, నడింపల్లి , నునపర్తి గ్రామాలను సందర్శించి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఉపేంద్ర మాట్లాడుతూ చిన్న, పెద్ద విషయానికి గొడవలు చేయకుండా ఐక్యమత్యంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి పోలీసులకు తెలపాలన్నారు.

# ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ

### కాలేజీ యాజమాన్యం శుభాకాంక్షలు







పాడేరు : 2021 మార్చ్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలలో డైరెక్టర్ ఎం కె బి పి ఆర్ ఓకేషనల్ జూనియర్ కాలేజీ, వడ్డాది లో చదువు తున్న 44 మంది విద్యార్థులకు 18 మంది విద్యార్థులు 700 పైగా 19 మంది విద్యార్థులు 600 పైగా 7 గురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి వందశాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల డైరెక్టర్. బొడ్డు చెల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ చెల్లయ్యగారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ బోర్డ్ వారు విద్యార్థులు తక్షణ ఉపాధి కొరకు ప్రత్యేకంగా రూపొందించిన వృత్తి విద్య కోర్సులు అయిన నర్సింగ్, అగ్రికల్చర్,మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, వెటర్నరీ నగరంలో విద్యార్థులతో పాటు గ్రామీణ విద్యార్థులు కూడా అధిక సంఖ్యలో ఆసక్తి చూపుతున్నారన్నారు. గత సంవత్సరం నుంచి సచి వాలయంలో వెటర్నరీ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందేందుకు డైరీ కోర్స్ ను కూడా ప్రారంభించామని తెలిపారు..ఈ సందర్భముగా ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ కాలేజీ యాజమాన్యం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం మా కాలేజీలో (మొదటి ర్యాంకు) వి.సాయికుమార్ (రెండవ ర్యాంకు) పి.మాధురి. ఎస్.నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు.

## గురు పౌర్ణమి సందర్భంగా
# రత్నగిరి పై వ్యాసమహర్షి కి విశేష పూజలు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం గురు పౌర్ణమి సందర్భంగా వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు ఇంద్రగంటి. నరసింహమూర్తి, ఉప ముఖ్య అర్చకుడు కంచిభొట్ల. సాయి రాం ఆధ్వర్యంలో అర్చకులు వెంపటి గురు దత్తాత్రేయ శర్మ, ఇంద్రగంటి. సుదీర్, గాడేపల్లి పవన్ శ్రీ వ్యాస మహర్షి చిత్రపటాన్ని ఆల యం ప్రాంగణంలో మంగళ వాయిద్యల నడుమ ముమ్మారు ప్రదక్షిణ గావించి ముందుగా దర్బార్ సేవ మండపంలో సింహాసనంపై శ్రీ స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు గావించి శ్రీ వ్యాసమహర్షి చిత్రపటాన్ని సింహాసనం పై ఉంచి విశేష పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దామెర.కృష్ణారావు, ఆలయ సూపరింటెండెంట్ బలువు సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమై హెల్మెట్‌లను వాడాలి
## గొలుగొండ ఎస్సై ధనుంజనాయుడు



హెల్మెట్ల వాడకం పై అవగాహన కల్పిస్తున్న ఎస్సై ధనుంజయనాయుడు

గొలుగొండ : ప్రతీ ఒక్కరూ నాణ్యమైన హెల్మెట్‌లను వాడాలని గొలుగొండ ఎస్సై ధనుంజనాయుడు అన్నారు.

శనివారం జోగుం పేట జంక్షన్‌లో హెల్మెట్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాశిరకం హెల్మెట్లు వాడి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పో వద్దన్నారు.

ఖచ్చితంగా అందరూ ఐఎస్ఐ ముద్ర గల హెల్మెట్లను వాడాలని సూచించారు.

# ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబుకు సత్కారం

కొయ్యూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు కొయ్యూరు మండలం నాయకులు, డౌనూరు వైసిపి ఎంపిటిసి అభ్యర్థి బిడిజన అప్పారావు పాడేరులో బుల్లిబాబును కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు వైసిపి నాయకులు నర్సికృష్ణ, కుమార్, కొత్తూరు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రథకానికి
## రూ.1,00,000/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం మండలపాడు గ్రామానికి చెందిన చిలకల అమ్మిరెడ్డి, లక్ష్మి దేవి దంపతులు రూ.1,00,000/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో మే 23 వ తేదీన కానీ సెప్టెంబర్ 27వ తేదీన కానీ జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పిఆరో కొండలరావు దాతలను అభినందించారు.

# ఒయాసిస్‌లో ఐవీఎఫ్ హెూమ్ ప్రారంభం

విశాఖపట్నం : సంతానోత్పత్తి కోసం కలలు కనే జంటలను దృష్టిలో పెట్టుకొని నగరంలోని వాల్తేరు అప్ ల్యాండ్స్లో ఉన్న ఒయాసిస్ ఫెర్టిలిటీలో ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినికల్ హెడ్, ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డాక్టర్ రాధిక పొట్లూరి శనివారం ఐవీఎఫ్ హెూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐవీఎఫ్ హెూమ్ అనే ప్రత్యేకమైన సదుపాయాన్ని గతేడాది హైదరాబాద్‌లో ప్రారంభించామన్నారు. ఇది విజయవంతమైందన్నారు. సురక్షితమైన వేదికగా ఉన్న ఒయాసిస్ ఫెర్టిలిటీ ఇతర అన్ని నగరాల్లో ప్రారంభించడానికి ప్రణాళికలు ఉన్నాయన్నారు. చాలా మంది జంటలు గర్భం ధరించే అన్ని ప్రయత్నాలు అయిపోయాక, చివరగా ఐవీఎఫ్ చికిత్సను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. వీరిలో కొందరు వారి ప్రధాన పునరుత్పత్తిని పొందే వయస్సును కూడా దాటేస్తున్నారని చెప్పారు.

వయస్సు దాటడం వల్ల తల్లిదండ్రులు కావడం ఐవీఎఫ్‌తో కూడా క్రమంగా తగ్గుతోందన్నారు. సంతానోత్పత్తి సమస్యలకు చక్కటి పరిష్కారంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ నిలిచిందన్నారు. కోవిడ్ సమయంలో రోగులు ఐవీఎఫ్ చికిత్సను పొందటానికి భయపడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ఒయాసిస్ గ్రహించిందన్నారు.

# సంపంగి గెడ్డ వంతెన మరమత్తు తక్షణమే చేపట్టాలి
## మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్



పాడేరు : అరకు నియోజకవర్గం డుంబ్రిగుడ మండలం కించుమండ పంచాయితీ పరిధిలో సంపంగిగడ్డ లో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ...

తెలుగుదేశం పార్టీ హయాంలో సుమారు 4 కోట్లు అప్పటి ప్రభుత్వం బ్రిడ్జి మరమ్మతు కోసం మంజూరు చేసిందని సంపంగి గెడ్డ బ్రిడ్జి పడిపోయి చాలా రోజులు కావస్తున్నా వైసీపీ ప్రభుత్వం ఇప్పటికీ బ్రిడ్జి మరమ్మతు చెప్పటలేదని ఇదే బ్రిడ్జి నుండి నాలుగు మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు చాలా ఇబ్బందులకు గురియావుతున్నరు కనీసం అంబులెన్స్ వెళ్ళటానికి కూడా అవకాశం లేదని రాష్ట్రం లో అవినీతి పాలన సాగుతుందని సంపంగి గెడ్డలో వెంటనే బ్రిడ్జి మరమ్మతు చేపట్టాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట పార్టీ ప్రెసిడెంట్ తుడుము సుబ్బారావు జెడ్పీటీసీ అభ్యర్థులు కొర్ర దన్నేరావు సాగర సుబ్బారావు ఎంపీటీసీ అభ్యర్థులు చంటి కొర్ర రమ పలసి శశి భూషణ్ నాయుడు భగత్ సింగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొత్తి పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు సర్పంచ్ లు బకూరు వెంకట రమణ రాజు తమార్ల సత్యనారాయణ పార్లమెంట్ టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి స్వామి ఐటీడీపీ పార్లమెంట్ ప్రెసిడెంట్ కూడా వెంకట్రావు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నరంజి ప్రసాద్ మాజీ పార్టీ ప్రెసిడెంట్ కంభిడి సుబ్బారావు మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ భాస్కరరావు మహేశ్వరి కళావతి ద్రౌపతి త్రినాథ్ రామారావు రవి మురళి బొడ్డ శ్యామ్ నూకరాజు మాజీ జెడ్పీటీసీ ప్రేమకర్ మాజీ సర్పంచ్ లు కామేశ్వరరావు గేన్ను కొర్ర వాసు దేవరావు అధిక సంఖ్యలో ప్రజలు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా
# రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారు
### క్రైస్తవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కులిడి సురేష్ బాబు



భీమునిపట్నం : ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్రెడ్డి జనరంజకంగా పరిపాలన అందిస్తున్నారని,మరో ముప్పై సంవత్సరాలు పరి పాలిస్తారని ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కులిడి సురేష్ బాబు అన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసారని, నవరత్నాల ద్వారా జగన్ మోహన్ రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా కీర్తి గడించారని, జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచడానికి అహర్నిశలు కృషి చేస్తానని సురేష్ బాబు అన్నారు, రఘురామరాజు లాంటి చీడ పురుగుల కోసం మాట్లాడి సమయం వృధా చేసుకోవడం తనకు ఇష్టం లేదని, జగన్ మోహన్ రెడ్డి బొమ్మ లేకపోతే రఘురామరాజుకు డిపాజిట్లు కూడా రావన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అన్నారు. రాష్ట్ర విద్య, వైద్యం ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి కృషి అనిర్వచనీయం అన్నారు. ప్రత్యేక హెూదా కోసం పార్లమెంటులో వైసీపీ ఎంపీల పోరాటం అభినందనీయమన్నారు. ఇటీవల ప్రకటించిన చైర్మన్ పదవులు దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అని సామాజిక న్యాయం అనే పదానికి నిజమైన అర్థం చూపించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. చంద్రబాబు పాలనలో వీఎంఆర్డీఏ చైర్మన్ పదవి సైతం తన వద్ద ఉంచుకుంటే అటువంటి ఉన్నత పదవిని ఒక బీసీ మహిళకు కేటాయించిన గొప్ప వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు. అంతే కాకుండా పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించి మహిళా సాధికారతకు నిర్వచనం తెలిపారని అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయం అనే పదానికి సరైన నిర్వచనం తెలిపారని, ఆంధ్రప్రదేశ్ సంక్షేమానికి, సుపరిపాలనకు సువర్ణ అధ్యాంగా దేశ చరిత్రలో నిలవబోతోందని, ఇటువంటి సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి దేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒక్కరే అని, గోదావరి, కృష్ణా జలాల విషయంలో సరైన సమయంలో కేంద్రానికి లేఖ రాసి జల యుద్ధాలకు తావు లేకుండా విజ్ఞతతో నదీజలాల సమస్యకు పరిష్కారం చూపారని కులిడి సురేష్ బాబు అన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారినప్పటికీ సంక్షేమాన్ని ఎటువంటి లోటు లేకుండా హామీ ఇచ్చిన ప్రతీ పథకాన్ని అమలు చేస్తున్న ధైర్యవంతుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పి.జె చార్లీ, శ్యామ్, కిలారి రాంబాబు పాల్గొన్నారు.

## ప్రకృతి మనకి అన్నిటికీ గురువు
# సత్సాంగత్యం ద్వారా ధర్మాన్ని కాపాడాలి
### వెంకన్నపాలెం అన్నపూర్ణ ఆశ్రమం గురూజీ రాజేటి నరసింహాచార్యులు



వెంకన్నపాలెం అన్నపూర్ణ ఆశ్రమం గురుపూజోత్సవం లో పాల్గొన్న ప్రతినిధులు

చోడవరం : ప్రకృతిలోనే అనేక అంశాలు ముడిపడి ఉన్నాయని, ప్రకృతిలో పుట్టిన ప్రతి జీవి నుంచి మనం నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని, కావున ప్రకృతిని గురువుగా భావించాలని వెంకన్నపాలెం అన్నపూర్ణ ఆశ్రమం గురూజీ, రాజేటి నరసింహాచార్యులు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా శనివారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధర్మాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, సత్సాంగత్యం ద్వారా హిందూ ధర్మాన్ని పరిరక్షించాలని అన్నారు. చీమ మొదలు విత్తనం వరకు ప్రకృతికి లోబడే పనిచేస్తూ ఏదో ఒక విషయాన్ని మానవులకు తెలియజేస్తున్నాయని, వీటన్నిటిని వ్యాసమహర్షి గ్రంథాల ద్వారా గురువు యొక్క ప్రాముఖ్యతను వివరించడం జరిగిందన్నారు. అంతకు ముందు వ్యాసమహర్షి, అన్నపూర్ణ ఆశ్రమం పూర్వపు గురూజీ రాఘవేంద్ర స్వామి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి గురు ఆశీస్సులు పొందారు. అనంతరం నరసింహాచారి, శారదమ్మ దంపతులు, హిందు ధర్మ ప్రచారకులు జమ్మి దేవి పేట సన్యాసి శెట్టి, విశ్వహిందూ పరిషత్ జిల్లా సెక్రెటరీ పల్లా సత్యనారాయణ, దుడ్డుపాలెం గ్రామ సర్పంచ్ కుర్మా దాసు మాలిబాబు తదితరులను పూలమాలలతో సత్కరించారు. అనంతరం ప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో కుప్పిలి అప్పల స్వామి, ఎం శ్రీనివాసరావు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవ యుగ కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా వర్ధంతి



గాజువాక: టియన్ఆర్ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శిమార్డుపూడి పరదేశి అద్వర్యంలో శనివారం గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడి సమక్షంలో నవయుగ కవి చక్రవర్తి కవి కోకిల గుర్రంజాషువా 50 వ వర్ధంతి చిత్రా పఠానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ జాషువా 1895 ,సెప్టెంబర్ 28 న గుఱ్ఱం వీరయ్య లింగమ్మ దంపతులకు జన్మమించి మూఢాచారులు నిండిన సమాజంలో అవమానాలు చిత్కారాలు ఎదురుకోడానికి బాల్యంలో వినుకోండ గ్రామంలో పచ్చని పొలాల మద్య హయగా తిరుగుతూ చదువుకోడానికి స్కూల్లో చేరిన తరువాత జాషువాకు కష్టాలు మొదలయ్యయి. ఉపాథ్యాయులు తోటి పిల్లల నుండి ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నారు. అప్పటి నుండి సమాజంలో మార్పు తిసుకు రావలని దృష్టితో తన మేధా శక్తితో కవితలు, పధ్యాలు, వ్యాసాలు నవలతో మానవవ్యత్యాసాలు తెలియజేశారు. 74 వ వార్డు తిప్పల వంశీరెడ్డి మాట్లాడుతూ సమాజంలో హయగా జీవించలంటే చదువే ముఖ్యమని చదువు ఉంటే జాషువా వలే సమాజాన్ని మార్పుచేయేచ్చని అన్నారు. అందుకే మన ముఖ్యమంత్రి చదువుకు వైద్యానికి ఎక్కువ కేటాయింపులు చేసారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మార్డుపూడి పరదేశి, పల్లా చినతల్లి, గొందేశి మహేశ్వరరెడ్డి, వై మస్తానప్ప, గోందేశి శ్రీనువాసురెడ్డి, (బుజ్జీ )75 వ వార్డు అద్యక్షలు ఎన్నేటి రమణ కొయ్య భారతి, ధర్మాల శ్రీను , ఇసుక పట్ల మీరాబాయి కటికల కల్పన, పాము రామశాస్త్రి, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, ముంతాజ్ బేగం, పిట్టా రెడ్డి, పల్లా పెంటారావు, చిత్రాడ వెంకటరమణ, జి వి రమణారెడ్డి, సంపంగి ఈశ్వరరావు గోందేశి రాము, యస్ రాజారావు, ముంతాజ్ బేగం, ఉమా,దాసరి పుల్లారావు, బొడ్డా గొవింద్, తదితరలు పాల్గొన్నారు.

# రోడ్లు అభివృద్ధిని పోరాడి.. సాధిద్దాం

- దేవరాపల్లి - ఆనందపురం రోడ్డులో తెలుగు తమ్ముళ్ల ఆందోళన - ప్రభుత్వం మొండి వైఖరి మారాలి -వైసీపీ పాలన పై టీడీపీ నేతల ఆగ్రహం






దేవరాపల్లి : దేవరాపల్లి - ఆనందపురం రహదారితో పాటు అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో రోడ్లు అభివృద్ధిని పోరాడి సాధిస్తామని.. తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. మండలంలోని కాశీపురం నూకాలమ్మ గుడి వద్ద దేవరాపల్లి-అనందపురం రోడ్డు లో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు ఆందోళన చేశారు. మాడుగుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు నాయ కత్వంలో జరిగిన ఈ ఆందోళన కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యనారాయణ మాట్లా డుతూ, అధ్వానంగా ఉన్న రోడ్లు, అభివృద్ధిని పోరాడి సాధిస్తామని అందుకోసం పార్టీ కార్యకర్తలు నాయ కులు సిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ నాయకులు అప్పటి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు హయాంలో పది కోట్ల రూపాయలు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయితే తాము ఏదో సాధించినట్లు వైసిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు తప్ప నేటికీ దేవరాపల్లి-అనంతపురం రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం రోడ్డు పనులు చేస్తున్న కాంట్రాక్టర్ కు కనీసం ఒక్కపైసా బిల్లు చేయకపోవడంతో, ఈ రోడ్డు పనులు అలత్వంగా జరుగుతున్నాయని అన్నారు. ఒక వేళ కాంట్రాక్టర్ వెనక్కి తిరిగి పోయిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. అంతేకాకుండా జైక, నాబార్డ్, ఉపాధిహామీ బిల్లు, చెల్లించక అనేక మైన అభివృద్ధి పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు పెండింగ్ బకాయిలు నేటికి విడుదల చేయక పోవడంతో విడ్డూరంగా ఉందన్నారు. వైసిపి పాలనలో అంకెల గారడీ తప్ప.. అభివృద్ధి శూన్యమన్నారు. టిడిపి అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు బుద్దా నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో అరాచక అవినీతి పాలన సాగుతుందన్నారు. జగన్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేదన్నారు. వారి కంటే బ్రిటిష్ పాలనే నయమన్నారు. జిల్లాలో అన్ని రహదారులు దారు ణంగా ఉన్నాయని మాయమాటలు ముఖ్య మంత్రి నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు అన్యాయం జరుగు తుందన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గవిరెడ్డి రామానాయుడు, పీలా గోవింద సత్య నారాయణ, మాడుగుల నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు, పి.వి.జి కుమార్, పి. సత్యవతి, పోతల రవణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిెండ్డి సూర్యనారాయణ, టిడిపి మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, ఆదిరెడ్డి వరలక్ష్మి సుధాకర్,చిటిమిరెడ్డి సత్యవేణి తదితరులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

## మంత్రిపాలెంలో లారీ ఢీ కొని ఒకరు మృతి

పరవాడ : రహదారి దాటు తుండగా లారీ డీకోట్టి ఒకరు మృతిచెందిన సంఘటన మంత్రి పాలెంలో పరిధిలో చోటుచేసుకుంది..పరవాడ స్టేషన్ రైటర్ శ్రీనువాసురావు తెలిపిన వివరాలు ప్రకారము గతఇరవై సంవత్సరాలుగా అరబిందో పార్మాకంపెనీలో కంట్రాక్ట్ లేబర్ గా విధులు నిర్వర్తి స్తున్న బొమ్మలు రాజులు(64)సంవత్సరాలు విదులుముగించుకోనీ ఇంటికి వెళ్తుండుగా మంత్రిపాలెం వద్ద జెఎన్ అర్ ఎమ్ కాలనీ సమీపంలోగల కాయగూరలు మార్కెట్ చేసి రోడ్డు దాటు తుండగా ఎపి26 6606 నెంబర్ గల వాహనము బొమ్మల రాజులు అనేవ్యక్తిని డీకొట్టింది.అయన్ని హస్పటల్ కి తరిలించిగా అయన మృతి చెందారు. ఎస్ఐ సురేష్ ఈసంఘ టనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఆంధ్రా విశ్వకళాపరిషత్ వైస్ చాన్సలర్ పి.జి.వి.డి ప్రసాదరెడ్డిని ఆంధ్రా విశ్వకళాపరిషత్ లోని ఆయన చాంబర్ లో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ మహిళా నాయకురాలు, విశాఖ పార్లమెంట్ జాయింట్ సెక్రటరి గండి జ్యోతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్ధిక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దండి

## -హెచ్‌పిసిఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజ్



ప్రయోగశాలను ప్రారంభిస్తున్న హెచ్‌పిసిఎల్ ఇడి రతన్ రాజ్

ఆంధ్రాయూనివర్సిటీ : పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని హెచ్‌పిసిఎల్ విశాఖ రిఫైనరీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.రతన్ రాజ్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో హెచ్‌పిసిఎల్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన 'ప్రాసస్ మోడలింగ్ అండ్ సిమ్యులేషన్ లాబరేటరీ'ని ఆయన ప్రారంభించారు. విభాగానికి ఉపయుక్తంగా 15.79 లక్షలతో ఏసీలు, కంప్యూటర్‌లు, యూపీఎస్, ఇన్వెర్టర్, సాఫ్ట్‌వేర్ తదితరాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని పరిశ్రమల్లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌తో విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ, తర్ఫీదు అందించడం దీని వలన సాధ్యపడుతుందన్నారు. తద్వారా పరిశ్రమల్లో నేరుగా వారు పనిచేసే సామర్థ్యాన్ని పొందుతారన్నారు. డిజైన్, ఆపరేషన్ విభాగాలలో నిపుణత సాధించే దిశగా విద్యార్థులకు ఈ ప్రయోగశాల ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. వీలయినంత ఎక్కువ మంది విద్యార్థులకు దీనిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు పరిశ్రమల భాగస్వామ్యంతో పనిచేయడం జరుగుతోందన్నారు. దీనిలో భాగంగా సంయుక్తంగా పరిశోధనలు జరపడం, పరిశ్రమల అవరాలను గుర్తిస్తూ వాటికి శాస్త్రీయ పరిష్కారాలను అందించడం విశ్వవిద్యాలయం బాధ్యతగా మారిందన్నారు. విశ్వవిద్యాలయంలో హెచ్‌పిసిఎల్ చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య పి.కింగ్, పూర్వ విభాగాధిపతి ఆచార్య ఎస్.వి నాయుడు, హెచ్‌పిసిఎల్ హెచ్‌విభాగం జిఎం కె.నగేష్, ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆచార్య కె.వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కరాటే రిఫరీ సెమినార్..



విశాఖపట్నం : కరాటే అసోషియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో....

రెండురోజులు పాటు జరుగు కరాటే కటా రిఫరీ మరియు జడ్జ్ బీ, జడ్జ్ ఏ, రిఫరీ ట్రైనింగ్, ఎగ్జామినేషన్ సెమినార్ ను గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ప్రావంభించినట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ, వాసుపల్లి శ్రీహరి తెలిపారు. గాజువాక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతేక ఆహ్వానితులుగా కరాటే అసోషియేషన్ ఆఫ్ ఇండియా రిఫర్ కమిషన్ సెక్రటరీ వరల్డ్ కరాటే పాడరేషన్ ఆర్ట్ షిహన్ డోయనిక్, కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు కోలా ప్రతాప్ టిమార్ పాల్గొని సెమినార్ ని ప్రారంభించారు.

కరాటే అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి జి.ఆనంద్ బాలు, విశాఖ అధ్యక్షుడు ఈశ్వరరావు పాల్గొన్నారు.

# యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీకి ఘన సత్కారం



గాజువాక: నర్సీపట్నం గబ్బా డా గ్రామంలో నడిగట్ల ఎల్లన్న ఆధ్వర్యంలో యాత కార్పొరేషన్ డైరెక్టర్, ప్రముఖ న్యాయవాది అండి బోయిన లక్ష్మీ సేవలను గుర్తించి శనివారం ఆమెకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన వనము శ్రీనివాసరావు నర్సీపట్నం గ్రామ ప్రజల సమస్యలను యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత కు డైరెక్టర్ అండి బోయిన లక్ష్మికు విన్నవించడం జరిగింది. కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత మాట్లాడుతూ గ్రామస్థుల సమస్యలను మేము అందరం కలిసి పరిష్కరించే విధంగా చూస్తామని యాత కార్పొరేషన్లో ఉత్సాహంగా ఉండే కల్లుగీత కార్మికులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న అండి బోయిన లక్ష్మిని సన్మానించడం నిజంగా ఆనందదాయకమని అన్నారు. యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మి మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించే విధంగా మా చైర్మన్ తో కలిసి కృషి చేస్తామని తెలియజేశారు. నా సేవలను గుర్తించి చైర్మన్ పిల్లి సుజాత నాకు సన్మానం చేయడం ఎంతో ఉత్సాహాన్ని ఆనందాన్ని కలిగిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండీ బోయిన అప్పారావు, డైరెక్టర్ రాములు అప్పుడు, కడవల ఈశ్వరరావు,కడవల నాయుడు ఎర్ర దేవుడు, నూకరాజు లోవరాజు, పెద్దలు మహిళలు కల్లు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి

## షిర్డీ సాయి సేవా సమాజ్ ఛైర్మన్ కర్రి రామ్ గోపాల్





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : శనివారం గురుపౌర్ణమి సందర్భంగా ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరిగాయి కోవిడ్ నిబంధనలు అనుసరిస్తూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రసాద వితరణ చేయడం జరిగింది సాయంత్రం 6గంటలకు బాబాగారి పల్లకి ఉరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ కర్రి రాంగోపాల్ గౌరవ అధ్యక్షులు వేగిసిన రామ చంద్రరాజు సెక్రటరీ నంబూరి సత్యనారాయణ కోసాధికారి లంక ఈశ్వరావు పోతుల సత్తిబాబు ఆలయకమిటీ సభ్యులు పాల్గొనడం జరిగిందని షిర్డీ సాయి సేవా సమాజ్ చైర్మన్ కర్రి రాంగోపాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## ఘనంగా దత్తాత్రేయ పౌర్ణమి మహోత్సవం - పేదలకు బట్టలు పంపిణీ




గాజువాక: వుడా కాలనీలో దత్తాత్రేయ పౌర్ణమి సందర్భంగా అఖిలభారత బీసీ సమైక్య విశాఖ జిల్లా అధ్యక్షులు మూడడ్ల గురు నాయుడు ఆధ్వర్యంలో శనివారం పేదలకు బట్టలు, ఫ్రూట్స్, పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట్రామయ్య ,అలాగే కార్పొరేటర్ రాజాన రామారావు , భూపతి సుజాత, అలాగే అఖిలభారత బీసీ సంక్షేమ సమాఖ్య ఉత్తరాంధ్ర అధ్యక్షులు, గాజువాక తూర్పుకాపు అధ్యక్షులు సావు శ్రీనివాసరావు (ఉంగరాల శ్రీను), అఖిలభారత బీసీ సమైక్య విశాఖ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు సంతోష్ కుమార్, ఏ బి బి ఎస్ విశాఖ జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా పాత్రుని తిరుపతి రావు, తూర్పు కాపు పెద్దలు వెంకట నాయుడు, రాజేశ్వర నాయుడు, అలాగే నాయుడు, పెద్దలు పాల్గొని గురు దత్తాత్రేయ పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.

## స్థానిక పరిపాలనపై సర్పంచులకు శిక్షణ

పెద్దాపురం : పెద్దాపురం మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు స్థానిక దివిలి కిట్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు స్థానిక పరిపాలన పై శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.వి. వి. సత్యనారాయణ తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో యన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ సర్పంచలు విధులకు నిర్వహణలో వారికి వచ్చే సందేహాలు నివృత్తి చేసుకోవాలని తెలిపారు.అదేవిదంగా గ్రామ పంచాయతీ నిధులు ప్రజలకు చేరువ య్యాలా అంకితభావంతో పని చేయాలనీ కోరారు. ఈ కార్యక్రములో డీ.ఎల్.పీ.వో వై.అమ్మాజీ, శిక్షణ నిర్వహించువారు, పంచా యతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రోగి కి వడ్లపూడి ఆర్య వైశ్య సంఘం ఆర్థిక చేయూత



గాజువాక : కణితి ఎలిమెంటరీ స్కూల్లో పని చేయుచున్న ఆయ క్యాన్సర్ తో బాధపడుతూ నెలరోజుల నుంచి హాస్పటల్లో చికిత్స పొందు తుంది. ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్న బాధని చూసి వడ్లపూడి ఆర్యవైశ్య సంఘం ఆర్థిక చేయూత నిచ్చింది. యడ్ల చిన్నమ్మలు తరుపున ఆమె భర్త చందర్రావు కి శనివారం ఆర్య వైశ్య సంఘము నందు సంఘానికి ప్రధాన డోనరు అయిన గుండా శ్రీరాములు చేతులమీదుగా సంఘము తరపున రూ.5000/- లు, గుండా శ్రీరాములు వెయ్యి రూపాయలు, కారుమూరి రాజేష్ వెయ్యి రూపాయలను బాధితురాలికి భర్తకు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి.మేరీ, ఏ. శాంతి మేడం, మహేష్, వెంకట రమణ, కర్నాటి మధుసూదన శెట్టి, లింగేశ్వర రావు, రాజేష్, రామకృష్ణ, ప్రసాదు పాల్గొన్నారు.

## ఐద్వా ఆధ్వర్యంలో కెప్టెన్ లక్ష్మీ సెహగల్ 9వ వర్ధంతి



పెద్దాపురం : ఐద్వా పెద్దాపురం కమిటీ ఆధ్వ ర్యంలో కెప్టెన్ లక్ష్మీసెహగల్ వర్ధంతి ఐద్వా నాయకురాలు సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా మండల కార్యదర్శి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కూనిరెడ్డి అరుణ మాట్లా డుతూ స్వాతంత్ర్య ఉద్య మం లో ఆడవారు ఎంత వీరోచితం గా పోరాడారు దాని కి ఉదాహరణ కెప్టెన్ లక్ష్మీ సెహగల్ జీవి తం ఒక నిదర్శనం. నెతాజీ సుబాష్ చంద్రబోస్ తో కలసి నేషనల్ హింద్ పౌజ్ రెజ్మెంట్ లో మ్మెదటి మహిళా కమెండర్ గా పని చేసారని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అందరికి ఆదర్శంగా నిలవడంతో పాటు, స్వాతంత్ర్య అనంతరం మహిళల సమస్యలపై ఎనలేని కృషి చేసారని ఐద్వా అఖిల భారత అధ్యక్షురాలిగా పని చేసారని అన్నారు. ఆడవాళ్ల అవకాశం ఇస్తే వారెంటో నిరూపించు కోగలరు అనేది నాటి నుండి నేటి వరకూ స్పష్టంగా కనిపిస్తుందని అన్మారు. స్త్రీలను బయటికి రానివ్వని పరిస్థితుల్లోనే ఆమె స్వాతంత్ర్య పోరులో ప్రత్యక్షం గా పాల్గొని నాయకత్వం వహించి ఆడవాళ్ళు తక్కువ కాదని నిరూపించుకున్నారు. ఆడవాళ్ళకు అవకాశం ఇస్తే వారెంటో నిరూపించుకోగలరు అనేది స్పష్టంగా కనపడు తుందని అన్నారు. లక్ష్మీ సెహగల్ చూపిన బాట అందరికి అనుసరణీ యం అన్నారు. నేడు భారతదేశంలో మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా, రోజు రోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా, ప్రజలపై ఇంటి పన్నుల భారం వేస్తున్న దానికి వ్యతిరేకంగా నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడాన్ని వ్యతిరేకిస్తూ వారి స్పూర్తితో నేడున్న సవాళ్ళను ఎదుర్కొంటు మున్ముందుకు మహిళా లోకం సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, పి.జ్యోతి, కె.రోహిణి, కె.సత్య, వెంకట లక్ష్మీ, ఉమా, సత్య, సూర్య అఖిల, చిట్టమ్మ పాల్గొన్నారు.

# విశాఖ శారదాపీఠానికి ఆస్తులు ముఖ్యం కాదు

- అద్వైత వేదాంతమే పీఠం ఆస్తి
- స్వామి స్వరూపానందేంద్ర
- చాతుర్మాస్య దీక్షకు శ్రీకారం



ఋషికేశ్ : విశాఖ శ్రీ శారదాపీఠానికి ఆస్తులు ముఖ్యం కాదన్నారు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి. అద్వైత వేదాంతమే పీఠానికి ఏకైక ఆస్తి అని స్పష్టం చేశారు. ఋషికేశ్ వేదికగా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర శనివారం చాతుర్మాస్య దీక్షను చేపట్టారు. గురు పూర్ణిమ సందర్భంగా వ్యాస పూజతో దీక్షకు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి మాట్లాడుతూ పీఠమంటే అర్చనలు, పూజలు కాదన్నారు. పీఠమంటే అధ్యయనం, అధ్యాపనమని స్పష్టం చేసారు. అద్వైత తత్వాన్ని ప్రబోధిస్తూ, శంకర భాష్యాన్ని ప్రవచిస్తున్న విశాఖ శారదాపీఠం విద్యాపీఠంగా వెలుగొందుతోందని తెలిపారు. సనాతన హైందవ ధర్మాన్ని కించపరిచిన వారిపై 30 సంవత్సరాలుగా తమ పీఠం పోరాడుతూనే ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మత మార్పిడులపై ధర్మ పోరాటం సాగించిన ఏకైక పీఠం విశాఖ శారదాపీఠమని స్పష్టం చేశారు. అద్భుతమైన గురు సాంప్రదాయం విశాఖ శ్రీ శారదాపీఠం సొంతమని స్వరూపానందేంద్ర వివరించారు. తమ పీఠానికి గురుస్థానం కర్నాటకలోని హొళె నర్సిపూర్ అని తెలిపారు. మహా తపస్సంపన్నులైన బోధానందేంద్ర సరస్వతీ స్వామి విశాఖ శారదా పీఠానికి పరమేష్ఠి గురువులని వివరించారు. వేదాలు, ఉపనిషత్తుల సారాన్ని, పరమాత్మ జ్ఞానాన్ని అనుభవ రూపకంగా తెలిపిన సన్యాస చక్రవర్తిగా ఆదిశంకరాచార్యుల వారిని కీర్తించారు. ఆది శంకరులు అవతరించకపోతే భారతదేశంలో సనాతన హైందవ ధర్మం ఉండేదే కాదని స్పష్టం చేశారు. స్వాత్మానందేంద్ర స్వామి మాట్లాడుతూ మానసిక శుద్ధికోసం గురువుల్ని ఆరాధించడం ఒక్కటే మార్గమని తెలిపారు. గురువులను ఆశ్రయించి, సేవలు చేసి, విద్యను అభ్యసించే వారికి ఇహలోకంలో స్వర్గం, పరలోకంలో భగవంతుని సాన్నిధ్యం దొరుకుతుందన్నారు. గంగాతీరంలో ప్రస్థానత్రయం, శుద్ధశాంకర తత్వం, శంకర భాష్యాన్ని వింటూ చాతర్మాస్య దీక్షలు చేపట్టడం పూర్వజన్మ సుకృతమేనని స్పష్టం చేశారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్రులకు ఇది 25వ చాతుర్మాస్య దీక్ష గా తెలిపారు. తెలుగు ప్రజలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి అనుగ్రహం, శ్రీ శారదా స్వరూప రాజశ్యామల, చంద్రమౌళీశ్వరుల ఆశీస్సులు పరిపూర్ణంగా ఉండాలని దీక్షాకాలంలో ప్రార్థిస్తానన్నారు

**శాస్త్రోక్తంగా చాతుర్మాస్య దీక్షకు అంకురార్పణ**

సనాతన హైందవ ధర్మంలో అత్యంత ప్రాచుర్యం పొందిన చాతుర్మాస్య దీక్షలకు విశాఖ శ్రీ శారదాపీఠం శ్రీకారం చుట్టింది. ఋషికేష్ లోని పీఠం ఆశ్రమంలో పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర ఈ దీక్షలను చేపట్టారు. సెప్టెంబర్ 20వ తేదీ వరకు చాతుర్మాస్య దీక్ష కొనసాగుతుంది.

ఉదయం గంగానదీ తీరంలో గంగమ్మ తల్లికి పూజలు చేశారు. ఆ తర్వాత గోమాతను పూజించారు. పూర్ణాహుతి అనంతరం వ్యాస పూజ నిర్వహించారు. ఈ పూజలో శ్రీకృష్ణుడు, వ్యాసుడు, దక్షిణామూర్తి సహా 45 మంది గురువులను ఆరాధిస్తూ అర్చన చేశారు. సకల మానవాళికి శుభం కలగాలని విశాఖ శ్రీ శారదాపీఠం ఏటా చాతుర్మాస దీక్షలను చేపడుతోంది



## ఒలింపిక్స్‌లో 25 ఏండ్ల తర్వాత

# ఇండియా సంచలనం..!

టెన్నీస్ ఆటగాడు సుమిత్ నాగల్ అద్భుత ఆటతీరుతో రెండో రౌండ్‌కు చేరుకుని 25 ఏండ్ల తర్వాత టెన్నీస్‌లో సింగిల్స్ తొలి రౌండ్ గెలుచుకున్న ఆటగాడిగా నిలిచాడు



న్యూఢిల్లీ : ఒలింపిక్ క్రీడల్లో 25 ఏండ్ల తర్వాత ఇండియా సంచలనం సృష్టించింది. ఇండియాకు చెందిన టెన్నీస్ ఆటగాడు సుమిత్ నాగల్ అద్భుత ఆటతీరుతో రెండో రౌండ్‌కు చేరుకుని 25 ఏండ్ల తర్వాత టెన్నీస్‌లో సింగిల్స్ తొలి రౌండ్ గెలుచుకున్న ఆటగాడిగా నిలిచాడు. అంతకుముందు భారత్ తరపున 1988 లో జీషన్ అలీ, 1996 లో లియాండర్ పేస్ మాత్రమే ఈ ఫీట్ సాధించారు. అట్లాంటా ఒలింపిక్స్‌లో లియాండర్ పేస్ కాంస్య పతకాన్ని గెలుచుకుని రికార్డు సృష్టించాడు. పేస్ పతకం గెలిచే నాటికి ప్రస్తుతం సంచలనం సృష్టించిన సుమిత్ నాగల్ (23) పుట్టకపోవడం విశేషం. శనివారం మధ్యాహ్నం జరిగిన పురుషుల టెన్నీస్ సింగిల్స్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన డెనిస్ ఇస్తోమిన్‌ను 64, 6-7(6), 6-4 స్కోరుతో వరుస సెట్లలో ఓడించి తొలి రౌండ్ విజయవంతంగా ముగించాడు. వీరి మధ్య పోరాటం కేవలం 34 నిమిషాల్లోనే పూర్తయింది. నాగల్ ప్రస్తుతం 144 ర్యాంకులో ఉండగా, ఒకప్పుడు 33 వ ర్యాంకులో ఉండి ప్రస్తుతం 160 కి పడిపోయిన ఇస్తోమిన్‌ను ఓడించాడు.

2019 లో యూఎస్ ఓపెన్‌కు క్వాలిఫికేషన్ రౌండ్ ద్వారా నాగల్ తన మొదటి గ్రాండ్‌స్లామ్ మెయిన్ డ్రా మ్యాచ్‌ను గొప్ప ఆటగాడు రోజర్ ఫెదరర్‌తో ప్రారంభించాడు. ఫెదరర్‌కు పోటీ ఇచ్చిన నాగల్.. మొదటి సెట్‌ను కైవసం చేసుకుని, చివరి నాలుగు మ్యాచుల్లో ఓడిపోయాడు. కానీ, 20 సార్లు గ్రాండ్‌స్లామ్ ఛాంపియన్‌గా నిలిచిన ఫెదరర్‌ను నాగల్ విశేషంగా ఆకట్టుకున్నాడు. ఏడాది తర్వాత 2013 యూఎస్ ఓపెన్‌లో డెనిస్ కుడ్లాను ఓడించి యూఎస్ ఓపెన్‌లో సోమదేవ్ దేవవర్మన్ తర్వాత గ్రాండ్‌స్లామ్ మెయిన్ డ్రా మ్యాచ్‌లో గెలిచిన తొలి ఆటగాడిగా నాగల్ నిలిచాడు. రెండవ రౌండ్లో ఛాంపియన్‌గా నిలిచిన డొమినిక్ థీమ్‌పై అద్భుత ప్రదర్శన ఇచ్చి నలుగురు గుర్తుంచుకునేలా చేసుకోగలిగాడు.

## దేవీపట్నంలో గోదావరి ఉద్ధృతి.. నీట మునిగిన గండి పోచమ్మ ఆలయం





దేవీపట్నం: తూర్పు గోదావరి జిల్లా దేవీపట్నం వద్ద గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. నీటి ప్రవాహం పెరగడంతో పోచమ్మగండి వద్ద ఉన్న గండి పోచమ్మ ఆలయం పూర్తిగా నీట మునిగింది. అమ్మవారి ఆలయం గోపురాన్ని వరద తాకింది. ఆలయంతో పాటు సమీపంలోని ఇళ్లు నీట మునిగాయి. మరోవైపు పశ్చిమ గోదావరి జిల్లాలోని కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం మండలాల్లోని 30 గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలవరం ప్రాజెక్టు ఎగువ కాఫర్ డ్యాం వద్ద గోదావరి నీటిమట్టం 30 మీటర్లకు చేరుకుంది. దీంతో ముంపు గ్రామాలపై తీవ్ర ప్రభావం పడిందని ప్రజలు వాపోతున్నారు. గోదావరికి వరద పెరగడంతో ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శనివారం గుర పౌర్ణమి పర్వదినాన్ని ని పురస్కరించుకుని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్న మాజీ శాసనసభ్యులు, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయ ప్రసాద్ మళ్ళ

## ఎన్ఏడి ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన

# డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్





విశాఖపట్నం : ఎన్.ఏ.డి జంక్షన్ లో ఆఖరి దశకు చేరుకున్న ఎన్.ఏ.డి ఫ్లై ఓవర్ పనులను విశాఖ నగరపాలక సంస్థ డిప్యుటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 90వ వార్డు గాంధీనగర్ నుంచి NH-5కి కనెక్టింగ్ అప్రోచ్ రోడ్ లో స్థానికుల నుంచి తలెత్తిన సమస్య పట్ల జోన్-8 జోనల్ కమిషనర్ చక్రవర్తితో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లడుతూ స్థానికులకు ఎటువంటి సమస్య తలెత్తకుండా సర్వే చేయించి వారికి ఎటువంటి నష్టం కలగకుండా అప్రోచ్ రోడ్డు పనులను పూర్తి చేస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 90వ వైసిపి ఇన్ చార్జ్ చుక్క ప్రసాద్ రెడ్డి, నమ్మి వెంకట కృష్ణమూర్తి(నమ్మి శ్రీను), స్థానికులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నెడ్ క్యాప్ చైర్మెన్ కె కె రాజు కు శుభాకాంక్షలు వెల్లువ



సీతమ్మధార : నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన కె కె రాజుకు విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయం కు వచ్చి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ, అప్పలనాయుడు, నాగవంశం డైరెక్టర్ హరి అనురాధ శ్రీనివాస్, పార్టీ నాయుకులు కాళ్ల నగేష్ , తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో కొత్తగా 2,174 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు స్థిరంగా కొనసాగుతున్నాయి. గడచిన 24 గంటల్లో 74,820 మంది నమూనాలు పరీక్షించగా 2,174 కొత్త కేసులు నమోదయ్యాయి. 18 మంది మృతి చెందారు. కరోనా నుంచి నిన్న 2,737 మంది కోలుకున్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 22,358 యాక్టివ్ కేసులు ఉన్నాయని వైద్యారోగ్యశాఖ బులెటిన్‌లో తెలిపింది. కొవిడ్ వల్ల కృష్ణాజిల్లాలో ఐదుగురు, చిత్తూరులో నలుగురు, తూర్పు గోదావరిలో ఇద్దరు, ప్రకాశంలో ఇద్దరు, పశ్చిమగోదావరిలో ఇద్దరు, నెల్లూరులో ఒకరు, శ్రీకాకుళంలో ఒకరు, విశాఖపట్నంలో ఒకరు మృతి చెందారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⁎ Phone : 2564353, Fax : 0891-2569004 ⁎ e-mail: vijayabhanudaily@gmail.com